## అన్నను హత్య చేసిన తమ్ముడు

### -ఠాణాలో నిందితుడి లొంగుబాటు

**కొల్చారం, జూలై 11, ప్రభాతవార్త:** తోడబుట్టిన అన్నను కసాయి తమ్ముడు కల్లు సీసాతో దాడి చేసి హత్య చేసిన సంఘటన మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని అంసాన్‌పల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... వసూరం తండాకు చెందిన రమావత్ మంఖ్యను తన తమ్ముడు మోహన్ కల్లు సీసాతో మొడపై దాడి చేసి హతమార్చాడన్నారు. మృతి చెందిన రమావత్ మంఖ్యను చేతి రుమాలుతో మెడకు ఉరివేసి కొట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తీవ్ర గాయాలకు గురైన రమావత్ మంఖ్యను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే రమావత్ మంఖ్య మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు రమేష్ ధృవీకరించారు. రమావత్ మంఖ్య హత్యకు గురైనట్లు తెలుసుకున్న మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించే లోపే నిందితుడు మోహన్ కొల్చారం పోలీసు ఠాణాకు చేరుకుని లొంగిపోయాడు. హత్యకు ఆస్తి తగాదాలే కారణం అయి ఉంటాయని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## భగవంతుని సేవకు మించిన సంపద మరొకటి లేదు

### రామకోటి రామరాజు

**జగదేవ్‌పూర్, జూలై 11 (ప్రభాతవార్త):** భక్తిశ్రద్ధలతో భగవంతునికి చేసే సేవకు మించిన సంపద ప్రపంచంలో మరొకటి లేదని రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో వంద వారాల పాటు 20 మంది భక్తులు భజనలతో భగవంతున్ని కీర్తించగా శుక్రవారం రామకోటి రామరాజు వారికి శ్రీ సీతారాముని చిత్రపటాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో భగవంతున్ని కీర్తించేందుకు, స్మరించేందుకు ఏర్పాటు చేసుకున్నదే భజన అని తెలిపారు. భక్తిశ్రద్ధలతో భగవంతున్ని ప్రార్థించినట్లయితే ఆరోగ్యంతో పాటు మనశ్శాంతి లభిస్తుందని, ప్రతి ఒక్కరూ భగవన్నామ స్మరణ చేస్తూ సన్మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు అర్చకులు నక్క ప్రదీప్‌శాస్త్రి, కనకయ్య, తలకొక్కుల సత్యనారాయణ, కొంతం లక్ష్మణ్, ప్రభాకర్, ఉప్పలయ్య, ఐలయ్య, నరేందర్, కిష్టయ్య, వెంకటేశం, మహేందర్, తలకొక్కుల శ్రీశైలం, మల్లేశం, కొండయ్య, ఆంజనేయులు, చక్రపాణి, నర్సయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ఈవిఎం గోదాంను పరిశీలిస్తున్న అధికారులు

## ఈవిఎం గోదాంను పరిశీలించిన అధికారులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
రాష్ట్రంలోని అన్ని ఈవిఎం గోదాంల తనిఖీలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆవరణలో గల ఈవిఎం గోదాంను అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, ఈవిఎం నోడల్ అధికారి హరిసింగ్, ఈవిఎం కన్సల్టెన్సీ ఆఫీసర్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి పరిశీలించారు. లాగ్‌బుక్ పరిశీలించి సంతకం చేశారు. సెక్యూరిటీ, సిసి కెమెరా మానిటరింగ్ రూమ్ పనితీరును పరిశీలించారు. ఈవిఎం గోదాం చుట్టూ 24 గంటలు గట్టి బందోబస్తుతో విధులు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారులు తరచూ పర్యవేక్షణ చేయాలని సూచించారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

### -జడ్పీ సిఈఓ సిహెచ్ ఎల్లయ్య



ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**కొల్చారం, జూలై 11, ప్రభాతవార్త:** ఆయిల్ ఫామ్ సాగుతో రైతు అధిక లాభాలు అందుకోవచ్చని జిల్లా పరితష్ ముఖ్య ప్రణాళిక అధికారి సిహెచ్ ఎల్లయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో రైతులు జగదీష్, రాజలింగం వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటారు. ఈ సందర్బంగా సిహెచ్ ఎల్లయ్య మాట్లాడుతూ వరి పంటను సాగు చేస్తున్న రైతులు ఆయిల్ పామ్ సాగుకు సాగుకు ముందుకు రావాలన్నారు. పంట సాగుకు ప్రభుత్వం మొక్కలకు, డ్రిప్ ఏర్పాటుకు 90 శాతం రాయితీ అందిస్తోందన్నారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు మెదక్ జిల్లాలో నేలలు అనుకూలంగా ఉన్నాయన్నారు. 1200 ఏకరాల్లో ఆయిల్ ఫామ్ పంటను రైతులు సాగు చేసుకుంటున్నారన్నారు. ఆసక్తి గల అన్నదాతలు పంట సాగుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో కొడిపల్లి వ్యవసాయ ఉప సంచాలకులు వెంకట రాజశేఖర్, కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, ఉద్యాన అధికారి సంతోష్, ఏఈఓలు, లివ్ ఫామ్ రిసోర్సెస్ కంపెనీ మేనేజర్ కృష్ణరావు, ఫినోలెక్స్ కంపెనీ ఏరియా మేనేజర్, ప్రతినిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## సేంద్రియ పద్దతిలో పంటలు పండించాలి

### అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



కాకర తోటను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ అగర్వాల్

**కొండపాక, జూలై 11, ప్రభాతవార్త :** సేంద్రియ పద్దతిలో రైతులు పంటలు పండించాలని కొండ లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ రాజిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ రైతులకు సూచించారు. శుక్రవారం బందారం శివారులో రైతు రాజిరెడ్డి కూరగాయాల తోటను వారు సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల ద్వారా పంటలు పండించడం వల్ల మనషులకు ఎన్నో లాభాలున్నాయన్నారు. రైతు రాజిరెడ్డి 40 ఎకరాల భూమిలో సేంద్రియ పద్దతిలో పండిస్తున్న కాకర, బీయ తోటలను పందిరి సాగు విధానంలో పండిస్తు పద్దతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు రైతులకు ఉద్యాన పంటల లాభాల గురించి వివరించి వాటి పెంపకానికి ముందుకురావాలని సూచించారు. ప్రభుత్వం అందించే సబ్సిడిలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట జిల్లా ఉద్యాన అధికారి సువర్ణ, రిజిస్ట్రార్ భగవాన్, అసోషియెట్ డిన్ చిన్న నాయక్, లక్ష్మినారాయణ, మండల ఉద్యాన అధికారి కౌసల్య పాల్గొన్నారు.

## కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్‌కు సన్మానం

**జగదేవ్‌పూర్, జూలై 11 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన జుర్రు రాజుకు కొండపోచమ్మ దేవాలయ డైరెక్టర్‌గా అవకాశం దక్కడంతో శుక్రవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు అన్నెపు దాసు ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ వర్గానికి చెందిన రాజుకు కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్‌గా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ యువకులు ఆంజనేయులు, రతన్, పరమేశ్వర్, రాజు పాల్గొన్నారు.



జుర్రు రాజును సన్మానిస్తున్న ముదిరాజ్ నాయకులు

# కోహెడ మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**కోహెడ, జూలై 11, ప్రభాతవార్త :**
సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి శుక్రవారం కోహెడ మండలంలో విస్తృతంగా పర్యటించి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్, ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడంతోపాటు కోహెడలో త్వరలో గవర్నర్ పర్యటించే ప్రాంతాలను, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. మండలపరిధిలోని శనిగరం, తంగళ్ల పల్లి గ్రామాల్లో నిర్మాణంలోఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. నాణ్యతతో ఇళ్ల నిర్మిస్తుండడంతో లబ్ధిదారులను ఈ సందర్భంగా ఆమె అభినందిం చారు. తంగళ్లపల్లిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించడానికి శంకుస్థాపన చేసిన స్థలాన్ని పరిశీలించారు. స్కూల్ స్థలం కబ్జా చేసినవారికి నోటీసులు జారీచేసి ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని సర్వేయర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కోహెడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు, రోగుల అవుట్ పేషంట్ రిజిస్టర్‌లను పరిశీలించారు. సిబ్బంది మెడికల్ ఆఫీసర్ అనుమతి లేకుండా కేవలం లీవ్ లేటర్ మాత్రమే ఉండడం గమనించి ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ అధికారి అనుమతి లేకుండా సెలవు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి మందులను ఇవ్వాలన్నారు. సీజ నల్ వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. అనంతరం శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. త్వరలో రాష్ట్ర గవర్నర్ కోహెడలో పర్యటన ఉన్న నేపథ్యంలో శ్రీలక్ష్మీ గార్డెన్‌ను కలెక్టర్ హైమావతి పరిశీలించారు. గార్డెన్ మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దాలని ఎంపిడివోను ఆదేశించారు. గార్డెన్ పక్కనగల ఖాళీ స్థలాన్ని పరిశీలించి అవసరమైతే హెలిప్యాడ్ వాడుకునేందుకు పిచ్చి మొక్కలను తొలగించి భూమిని సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి డిఈని ఆదేశించారు. ఆయా కార్యక్రమాలలో హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి, ఎడి ల్యాండ్ సర్వే వినయ్ కుమార్, తహసీల్దార్ సమీర్ అహ్మద్‌ఖాన్, ఎంపిడిఓ కిష్టయ్య, ఎంపివో తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# సీజనల్ వ్యాధుల కట్టడికి స్పెషల్ డ్రైవ్

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### పారిశుధ్య పనులపై అధికారులపై అసహనం

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 11, ప్రభాతవార్త :** 'ఫ్రైడే..డ్రై డే' కార్యక్రమం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చునని మెదక్‌జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీ 7వవార్డు పరిధిలోని గొలిపర్తిలో డిఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీరామ్, మున్సిపల్ అధికారులతో కలిసి ఫ్రైడే డ్రై డే కార్యక్రమం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడి పారిశుధ్య పనుల తీరుపై ఆయన అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచటంతో పాటు, సీజనల్ వ్యాధులను కట్టడిచేసేందుకు, సమాంతరంగా తీసుకోవాల్సిన అత్యవసర చర్యలను పాటించేందుకు ప్రతి శుక్రవారం స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించటానికి చర్యలు చేపట్టామన్నారు. యాంటీ లార్వా ఆపరేషన్, మురుగు కాల్వలు, మురుగునీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వంటివి వేస్తున్నారని దోమల నిర్మూలన కోసం ఫాగింగ్ చర్యలు చేపడుతున్నారని తెలిపారు. దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజల నుంచి మున్సిపల్ అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రజిని, మున్సిపల్ మేనేజర్ రఘువరన్, వార్డు ఆఫీసర్ నవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ సైదయ్య పాల్గొన్నారు.



ప్రజల నుంచి వివరాలు తెలుసుకొని, అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్న కలెక్టర్



గజ్వేల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి

## ప్రభుత్వాసుపత్రికి కాయకల్ప అవార్డు

### -హ్యాట్రిక్ అవార్డు సాధించిన గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి

**గజ్వేల్, జూలై 11 (ప్రభాతవార్త):** కేంద్రప్రభుత్వం అందించే కాయకల్ప అవార్డులలో గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి మరోసారి అవార్డును దక్కించు కుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ప్రభుత్వ ఏరియా ఆసు పత్రులకు రాష్ట్ర స్థాయిలో పోటీ నిర్వహించగా బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి ప్రథమ స్థానంలో నిలువగా, గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసు పత్రి రెండవ స్థానంలో నిలిచి రూ.10 లక్షల నగదు అవార్డును గెలుచు కుంది. ఆసుపత్రుల నిర్వహణ, ఇన్ఫెక్షన్ నియంత్రణ, వైద్య సేవల పెంపు, పరిశుభ్రత, బయోవేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలలో కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణలో మేలైన సేవలు పెంపొందింప జేయడానికి స్వచ్ఛభారత్‌లో భాగంగా కాయకల్ప అవార్డుల పేరుతో కేంద్ర ప్రభుత్వం నగదు అవార్డులను జిల్లా ఆరోగ్య సొసైటీలకు అందిస్తుంది. జిల్లాలో గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం లభించింది. ఏరియా ఆసుపత్రికి ప్రోత్సాహక బహుమతి లక్ష, ఈకో ఫ్రెండ్లీ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అవార్డు లభించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు. సిద్దిపేట జిల్లాలో మూడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులకు ఒకేసారి కాయకల్ప అవార్డులు రావడం గొప్ప విషయమన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలకు ఈ అవార్డులే ఉదాహరణగా నిలిచాయన్నారు. ఈ అవార్డులతో జిల్లాలో ఆసుపత్రుల పనితీరును మరింత మెరుగుపరుస్తామని సిద్దిపేట డిసిహెచ్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు.

# మట్టి అక్రమ దందాకు అడ్డుకట్ట పడేనా ?

### 'ప్రభాతవార్త' కథనంతో నిలిచిపోయిన రేగొండ గుట్ట తవ్వకాలు ... హుస్నాబాద్‌లో ఆగని చెరువు కుంటల నుండి మట్టి రవాణా ...

**హుస్నాబాద్ రూరల్, జూలై 11, ప్రభాతవార్త**
హుస్నాబాద్ నియోజకవర్గంలో మట్టి అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన రెవెన్యూ, మైనింగ్ అధికారులే వారితో కుమ్మక్కై దందాకు సహకరిస్తున్నారని ఈ ప్రాంతంలో పెద్దఎత్తున ప్రచారం సాగుతోంది. మట్టి, ఇసుక అక్రమ రవాణా విషయాలలో హుస్నాబాద్ తహసీల్దార్ కార్యాలయం సిబ్బందితో పాటు హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే కిందిస్థాయి పోలీస్ అధికారులు అక్రమార్కుల వద్ద ముడుపులు తీసుకుని వారికి అండగా నిలుస్తున్నారని పెద్దఎత్తున ఆరోపణలు వచ్చినా.. కొంత మేరకు పోలీస్ అధికారులు తమ పాత్ర లేదని స్పందిస్తున్నారు కానీ ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం పట్ల ఈ విమర్శలు నిజమేనేమో అనేఅనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఇసుక విషయం పక్కనపెడితే మట్టి అక్రమ రవాణా విషయంలో అక్కన్నపేట మండలంలోని రేగొండ చెరువుకట్ట పక్కన ఉన్న గుట్టను ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా తరలిస్తున్నారని శుక్రవారం 'వార్త'లో 'అనుమతులు లేవు.. అడ్డుకునే వాళ్లూ లేరూ' శీర్షికతో ప్రచురితమైన నేపథ్యంలో అక్రమార్కులు గుట్టను తవ్వి మట్టి రవాణా చేయడాన్ని నిలిపి వేశారు. అయితే ఈ విషయంలో అక్కన్నపేట రెవెన్యూ, సిద్దిపేట మైనింగ్ అధికా రులు స్పందించకపోవడంపట్ల వారి అండతోనే మట్టి రవాణా సాగిందని గుసగుసలు వినిపిస్తున్నాయి.



హుస్నాబాద్‌లో మట్టి రవాణా చేస్తున్న ట్రాక్టర్

**చెరువు కుంటల నుండి అక్రమ మట్టి రవాణా ... !**

హుస్నాబాద్‌లోని చెరువులు, కుంటల నుంచి జెసిబిలు, ట్రాక్టర్‌ల ద్వారా అక్రమంగా తరలించే అక్రమార్కులు మాత్రం వారి తీరు మార్చుకోవడం లేదు. ఉదయం రాత్రి తేడా లేకుండా హుస్నాబాద్‌లోని కొన్ని ట్రాక్టర్‌లు యథేచ్ఛగా ఈ అక్రమ రవాణాకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటుండగా పట్టించుకోవాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల తీరుపైనా ఆరోపణలు వినిస్తున్నాయి. ఈ మట్టి అక్రమ రవాణా విషయం హుస్నాబాద్ తహసీల్ధార్ కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారులతో పాటు ఇరిగేషన్ అధికారులకు ప్రజలు సమాచారం అందిస్తే పట్టుకోవాల్సినవారే అక్రమార్కులకు సమాచారం ఇస్తూ అక్కడి నుండి వెంటనే వెళ్లిపోవాలని చెప్పి వారి వెళ్లిపోయిన తర్వాత అక్కడికి చేరుకుని వచ్చేసరికే ఎవరూ లేరు అని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు వినిపిస్తుంది. మట్టి అక్రమ రవాణా విషయంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించకుంటే అసలే వర్షాలు లేక వ్యవసాయం చేసేందుకు ఇబ్బంది పడుతున్న రైతులకు వర్షాలు పడ్డా చెరువులు, కుంటల్లో నీరు ఆగే పరిస్థితి ఉండదని తద్వార రైతాంగం పెద్ద ఎత్తున నష్టపోవాల్సి వస్తుందని మేదావులు తమ అభిప్రాయాలు చెబుతున్నారు.



బిఎల్‌ఓ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

## ఓటర్ నమోదు పారదర్శకంగా చేపట్టాలి

### మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**వెల్దుర్తి. జూలై 11, ప్రభాతవార్త:** వెల్దుర్తి. బూత్ లెవెల్ అధికారులు పారదర్శకంగా ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని మెదక్ జిల్లా అదన కలెక్టర్ నగేష్ సూచించారు. వెల్దుర్తిలోని రైతువేదికలో వెల్దుర్తి. మాసాయిపేట. మండలాల బూత్ అధికారుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లోని నూతన ఓటు నమోదు ప్రక్రియ. మృతి చెందిన ఓటర్ల వివరాలు. వలస వెళ్లిన ఓటరులతోపాటు ఓటు నమోదులో తప్పిందాలను ప్రత్యేక శ్రద్ధ వయస్సు ప్రక్రియలను వేగవంతం చేయాలని వారికి సూచించారు. ఓటర్ నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సక్రమంగా చేపట్టాలన్నారు. మరణించిన వారి పేర్లను. వలస వెళ్లిన వారికి పేర్లను తొలగించాలన్నారు. అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వేను పకడ్బందీగా నిర్వహించి వారి వివరాలను సేకరించాలని ఎవరైనా పేర్లు నమోదు కాని వారు ఉన్నట్లయితే వారి పేర్లను ఓటర్ లిస్ట్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఉప్పు లింగాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు విద్యార్థుల సామర్థంలో ప్రశ్నలు జవాబులతో పరీక్షించి సంపత్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య ప్రభుత్వం పాఠశాలలతోనే సాధ్యపడుతుందన్నారు. అలాగే వెదుర్తిలోని శివ సాయి రైస్ మిల్లు తనిఖీ చేశారు ఈ సందర్భంగా సిఎం ర్ డెలివరీ విషయంలో వేగం పెంచాలని నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తిచేయాలని మీరు యాజమాన్యాలను ఆదేశించారు. సీఎంఆర్ డెలివరీ విషయంలో వేగం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, వెల్దుర్తి తహసిల్దార్ బాలలక్ష్మి, మాసాయిపేట తహసిల్దార్ జ్ఞానజ్యోతి, మాస్టర్ ట్రైనర్స్ లక్ష్మీనారాయణ, ప్రసన్నకుమార్, శివశంకర్, పండరి, కొండల్, శ్రీనివాస్, స్థానిక ఆర్ఐ నర్సింగ్ యాదవ్, ఆయా గ్రామాల బిఎల్వోలు పాల్గొన్నారు.

## జీవితంలో విద్యార్థి దశ ముఖ్యమైనది : ఎస్ఐ

**హుస్నాబాద్ రూరల్, జూలై 11 ప్రభాతవార్త:** జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని ఎస్ఐ లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేరళా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్య సాధనకు ప్రయత్నాలు చేయాలన్నారు. అమ్మాయిలు ఆకతాయిల అల్లర్లు, పొగడ్తలకు పడిపోయి మోసపోవద్దన్నారు. విద్యార్థులు మహిళలను వెంబడించిన ఇబ్బందులకు గురిచేసినా 100,8712667434 నంబర్లకు సంప్రదించి పోలీసుల సహకారం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, షీటీమ్ బృందం సదయ్య, ప్రశాంతి, కృష్ణతో పాటు తదితరులు ఉన్నారు.



పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్‌వి నాయకులు

## 10వ తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నం

**సిద్దిపేట అర్బన్, జూలై 11, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణం కెసిఆర్ నగర్‌లోని మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థి ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఇది గమనించిన పాఠశాల సిబ్బంది వెంటనే విద్యార్థిని సిద్దిపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. చేర్యాల మండలం తాడూర్‌కు చెందిన రిషిత్ గురుకుల పాఠ శాలలో టెన్త్ చదువుతున్నారు. ఆత్మహత్యాయత్నం కారణాలు తెలియ రాలేదు. కాగా గురుకుల పాఠశాలవద్ద బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.

## అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

**కొండపాక, జూలై 11, ప్రభాతవార్త :** అంతర్ జిల్లా దొంగాల ముఠా సభ్యులను కుకునూరుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తొగుట సిఐ ఎస్‌కె.లతీఫ్ తెలిపారు. శుక్రవారం అయన ఎస్సై శ్రీనివాస్‌తో కలిసి కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు వివరాలను వెల్లడించారు. గత సంవత్సర కాలం నుండి సిద్దిపేట జిల్లాలోని ఆరు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో 19 రకాల దొంగతనాలకు పాల్పడినట్లు వారు వివరించారు. 6 మంది దొంగల ముఠా సభ్యుల్లో ఇద్దరిని కుకునూరుపల్లి బస్ స్టాండ్ వద్ద ఎస్సై అధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేపట్టి నిందితులను పట్టుకున్నట్లు వారు తెలిపారు. అరుగురు నిందితుల్లో అన్నరెడ్డి రమేష్ ఖమ్మం జిల్లాకు చెందినవారని, మరొకరు కూజా నర్సయ్య మహబుబాబాద్ జిల్లాకు చెందినవారని తెలిపారు. దొంగల ముఠా సభ్యులను పట్టుకోవడానికి సిపి డాక్టర్ అనురాధ, గజ్వేల్ ఎసిపి నర్సింలు, తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్‌ల అధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన నిందితులు తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడినమని వారు ఒప్పుకున్నట్లు వివరించారు. వారి నుండి దొంగిలించిన బంగారం, వెండి, నగదును స్వాధీనం చేసుకున్నమన్నారు. పోలీసులకు పట్టుబడిన నిందితులు కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 3, కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 7, దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలో 2, రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 3, చేర్యాల పరిధిలో 1, బెజ్జంకి పరిధిలో 1 కేసు నమోదైనట్లు వివరించారు. ఈ సందర్భంగా నిందితులను పట్టుకోవడానికి కష్టపడ్డ పోలీస్ సిబ్బందిని, ఎస్సైని తొగుట సిఐ అభినందించారు.



ఇద్దరు అంతర్ జిల్లా దొంగల ముఠా సభ్యులను అరెస్ట్ చేసిన దృశ్యం

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి

**-మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి**




పరిసరాలనుపరిశీలిస్తున్న మున్సిపల్‌కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి

**నర్సాపూర్, జూలై 11, ప్రభాతవార్త:**
ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 100రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా రాకుండా నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడిచెత్త, పొడిచెత్త, హానికరచెత్తను వేరుచేసి మున్సిపల్ చెత్త వాహనములో వేయాలన్నారు. ఈసందర్భంగా సామూహిక పారిశుధ్య, రోడ్లపక్కనగల పొదలు తొలగించుట, ప్రజా మరుగుదొడ్ల సందర్శన, వీధి కుక్కల నివారణకు ఆపరేషన్‌చేయుట తదితర కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బివిఆర్‌ఐటి వైఫర్ కళాశాలలో ఘనంగా వనమహోత్సవం

**-కళాశాల ఆవరణలో మొక్కలు నాటిన ఫారెస్ట్ అధికారులు**



కళాశాలలో మొక్కలునాటుతున్న ఫారెస్ట్ అధికారులు, ప్రిన్సిపాల్

**నర్సాపూర్, జూలై 11, ప్రభాతవార్త:**
నర్సాపూర్ సమీపంలోని బివిఆర్‌ఐటి వైఫర్ కళాశాలలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వనమహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిద్ధిరాంసింగ్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సాయిరాం తదితర సిబ్బందితోపాటు వైఫర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, అధ్యాపక బృందం, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు మొక్కలను నాటారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిద్ధిరాంసింగ్, సెక్షన్ ఆఫీసర్ సాయిరాం, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాల్, బీట్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సిబ్బందితోపాటు వైఫర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, అధ్యాపక బృందం, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లిని కలిసిన ఆంజనేయులుగౌడ్



ఆంజనేయులుగౌడ్‌ను సన్మానిస్తున్న మైనంపల్లి హన్మంతరావు

**నర్సాపూర్, జూలై 11, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ శుక్రవారం హైదరాబాదులోగల మాజీఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్రనాయకులు మైనంపల్లి హన్మంతరావు నివాసానికివెళ్లి, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లిని హన్మంతరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆంజనేయులుగౌడ్ జన్మదినం అయినందున మాజీఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఆంజనేయులుగౌడ్‌ను శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఓబిసి సెల్ మండల అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, శ్రావణ్, దాడిగ నరేష్, రవీందర్‌యాదవ్, సాయిగౌడ్ తదితరులు ఉన్నారు.

## ఆదర్శ డివిజన్‌గా పటాన్‌చెరు

**-నూతన కాలనీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధుల కేటాయింపు**

**పటాన్‌చెరు, జూలై 11, ప్రభాతవార్త:**
నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరు డివిజన్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకుతీసుకుని వెళుతూ ఆదర్శడివిజన్‌గా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీ, ఆల్విన్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, నందన్ రతన్ ఫ్రైడ్ కాలనీలలో సిసి రోడ్లు, యాదవ సంఘం, నాయి బ్రాహ్మణ సంఘం, ముదిరాజ్ సంఘం స్మశాన వాటికలలో రెండు కోట్ల 51లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివనగర్ ఉర్సు ఉత్సవాలు..

**పటాన్‌చెరు, జూలై 11, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివనగర్ గ్రామంలో హజ్రాత్ సయ్యద్ కాశిమ్‌షా ఉర్సు ఉత్సవలలో ముఖ్య అతిథిగా పాల్గొన జిన్నారం మాజీ ఎంపిపి రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ మతాలకతీతంగా ప్రతి ఏడాది శివనగర్ గ్రామంలో హిందూముస్లింలు కలిసి పండగ చేసుకునే ఈ ఉర్సు ఉత్సవాలు గ్రామానికి కాకుండా ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సంతోషి మహేష్ మాజీ సర్పంచ్ పూజారి రాజు, సిఐ నయుముద్దీన్, ఎస్సై నాగలక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విర్నాల సత్యనారాయణ, మహేష్‌గౌడ్, ఉట్ల ఉపసర్పంచ్ జింకల రవి, యనగండ్ల నరేందర్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, కమిటీసభ్యులు వివిధ గ్రామాలనుండి వచ్చిన ప్రజలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం ఘటన అత్యంత దురదృష్టకరం

**-అతి త్వరలో విగ్రహాల పునఃప్రతిష్ఠాపన, సిసి కెమెరాలు ఏర్పాటు**

**పటాన్‌చెరు, జూలై 11,ప్రభాతవార్త:**
పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామపరిధిలోగల ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం సాయంత్రం చోటు చేసుకున్న ఘటన అత్యంత దురదృష్టకరమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పురోహితులు, ఆలయకమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో చర్చించి అతిత్వరలో విగ్రహాల పున ప్రతిష్ఠాపనతో పాటు, సిసి కెమెరాలు, బలిపీఠం, ఆలయం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం గ్రామ పురప్రముఖులు, పోలీసు అధికారులతో కలిసి ఆలయాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ సందర్శించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయకరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్‌రెడ్డి, రుద్రారం పిఎసిఎస్ అధ్యక్షులు పాండు, మాజీ ఎంపిటిసిలు రాజు, హరిప్రసాద్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, గ్రామ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్సాలలో రాష్ట్రేతరులకు ఏం పని?

**-మెదక్ ఎంపి రఘునందన్‌రావు**
**-సమగ్ర విచారణ జరపాలని ఎంపి డిమాండ్**
**-పిచ్చివాళ్ల పేరిట ఆలయాల ధ్వంసానికి కుట్రలని ఆరోపణ**
**-రుద్రారం ఆలయాన్ని పరిశీలించిన ఎంపి రఘునందన్‌రావు**



మాట్లాడుతున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**పటాన్‌చెరు, జూలై 11, ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని మదర్సాలలో వందల సంఖ్యలో ఇతర రాష్ట్రాల వారు వచ్చి నెలల తరబడి ఎందుకు ఉంటున్నారు. అక్కడ ఎలాంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు అనే విషయాలపై సమగ్ర విచారణ జరపాలని మెదక్ ఎంపి ఎం.రఘునందన్ రావు డిమాండ్‌చేశారు. పటాన్‌చెరు మండలం రుద్రారంలోని హనుమాన్ ఆలయంలో విగ్రహాల ధ్వంసం ఘటనపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయాన్ని సందర్శించి గ్రామస్థులు, పోలీసులతో మాట్లాడి, రుద్రారం ఆలయం ధ్వంసం చేసిన వ్యక్తి పిచ్చివాడంటూ పేర్కొనడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇతరరాష్ట్రాలనుంచి పిచ్చివాళ్ళువచ్చి కేవలం హిందూఆలయాలపై మాత్రమే ఎందుకు దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మగుడి, సదాశివపేట, రుద్రారం ఆలయాల్లో దాడులుచేసింది పిచ్చివాళ్లు అని చెప్పి చేతులు దులుపుకోవడం సరికాదని, కేవలం హిందూ ఆలయాలనే లక్ష్యంగా చేసుకున్న ఈపిచ్చి వెనక కుట్రకోణం ఉందని ఆరోపించారు. పిచ్చివాళ్లకు సిసి కెమెరాలుతొలగించి దాడులుచేయాలని అవగాహన ఉండడం ఏమిటని ప్రశ్నించారు. ఇది ఒక పథకం ప్రకారం జరుగుతున్నదని, హిందువుల సహనం నశించకముందే సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్, సదాశివపేట, జిన్నారం, రుద్రారం సంఘటనల్లో రాష్ట్రేతరులే దాడులకు పాల్పడ్డారని, అలాంటప్పుడు ఇక్కడి మారుమూల గ్రామాల్లో ఉన్న మదర్సాలలో సైతం ఇతర రాష్ట్రాల వారు వచ్చి ఎందుకు ఉంటున్నారు. నెలల తరబడి ఏమిచేస్తున్నారో ఎందుకు విచారించరని పోలీసు అధికారులను ప్రశ్నించారు. నర్సాపూర్ నియోజకవర్గం లోని గోమారం లాంటి చిన్న గ్రామాల్లోని మదర్సాలలో సైతం ఇతర రాష్ట్రాల వారు వచ్చి ఉంటున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్‌చేశారు. ఇప్పటికే ఈ అంశంపై మెదక్ ఎస్పికి ఫిర్యాదు చేశామని తెలిపారు. రుద్రారం సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, లేదంటే హిందువుల ఓపిక నశించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దుండగులను కఠినంగాశిక్షించాలని ఎంపి రఘునందన్ రావు, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. హనుమాన్ దేవాలయంలో అగంతకుడు చొరబడి విగ్రహాల ధ్వంసంచేసిన విషయం తెలుసుకుని శుక్రవారం ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు సి.గోదావరిఅంజిరెడ్డిలు అక్కడకి వెళ్ళి పోలీస్‌వారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, విగ్రహాలు ధ్వంసం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, గతంలో కూడా ఇలాంటి ఘటనలు సంగారెడ్డి, పటాన్‌చెరు ప్రాంతంలో తరచూ జరిగాయని ఆవేదన వ్యక్తంచేశారు. మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిన్నారంలో కోతుల పేరు చెప్పి వదిలేశారు కానీ, ప్రతిసారి ఏదో ఒక సాకు చెప్పి వదిలేయడం కేవలం హిందూ దేవీదేవతల విగ్రహాలను మాత్రమే ధ్వంసం చేయడం వెనుక కచ్చితంగా కుట్రకోణం ఉందనే అనుమానం కలుగుతుందని అన్నారు. వెంటనే నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తే తప్ప మళ్ళీ పునరావృతం కావని పోలీసులకు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు రాజేశ్వర్‌రావు దేశ్ పాండే, జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు, ప్రతాప్‌రెడ్డి, సంగమేశ్వర్, బిజెవైఎం నాయకులు ప్రవీణ్, హిందూ సంఘాల నాయకులు సుభాష్, రుద్రారం గ్రామస్థులు పెంటేష్, రాజేష్, వీరారెడ్డి, సుధీర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య సౌకర్యాల మెరుగుకు ప్రత్యేక చర్యలు

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ,జూలై 11,ప్రభాతవార్త :**
సిఎస్‌ఆర్ నిధులతో చేపట్టే పనుల్లో పారదర్శకత ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఛాంబర్‌లో జిల్లాలో సిఎస్ ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై పరిశ్రమల వైద్య ఆరోగ్య శాఖ విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని భారీ మధ్యతర చిన్న పరిశ్రమలు జిల్లా అభివృద్ధి కోసం సి ఎస్ ఆర్ నిధులు అందజేస్తున్నాయన్నారు. నిధులతో జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కమిటీ ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లాలో సిఎస్‌ఆర్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించి ఇంకా చేపట్టాల్సిన పనులు పై నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సిపిఓ బాలశౌరి, డిసిహెచ్ఓ సంగారెడ్డి, జిల్లా వైద్యాధికారి గాయత్రీదేవి, డిఈ ఓ వెంకటేశ్వర్లు, పరిశ్రమల శాఖాధికారులు పాల్గొన్నారు.

**వసతి గృహాల సంక్షేమ అధికారులతో కలెక్టర్ సమీక్ష...**
శుక్రవారం కలెక్టర్ ఛాంబర్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో, వసతిగృహాల నిర్వహణ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ ప్రావిణ్య విస్తృతంగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. వసతి గృహాలలో మౌలిక సదుపాయాల విషయమే ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. వసతిగృహాలలో నీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్లు, మంచినీటి నాణ్యత, ఆరోగ్య కరమైన వాతావరణం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శ కాలు ఇచ్చారు. ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఅదనపుకలెక్టర్ చంద్రశేఖర్ , సాంఘీక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డి ,బీసీ సంక్షేమాధికారి జగదీష్ , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి దేవుజా పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో మోహన్ పాశంకు పిహెచ్‌డి

**పటాన్‌చెరు, జూలై 11, ప్రభాతవార్త:**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మోహన్ పాశం డాక్టరేట్‌కు అర్హత సాధించారు. మెటెలుకాస్ట్ సోడియం, ప్రొప్రానోలోల్, ఫ్లెకనైడ్ లోని మలినాలను అంచనా వేయడానికి విశ్లేషణాత్మక పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణలపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరత్ బాబు హరిదాస్యం శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. మోహన్ అధ్యయనం మూడు కీలకమైన ఔషధాలపై దృష్టి సారించిందన్నారు. అధునాతన క్రోమాటోగ్రాఫిక్ పద్ధతులను ఉపయోగించి, పరిశోధన ఫాస్ఫేట్ లేదా అమ్మోనియం ఫార్మేట్ బఫర్ల ప్రవణత మిశ్రమాలు, అసిటోనిట్రైల్, మిథనాల్, ఐసోప్రొపైల్ ఆల్కహాల్ వంటి సేంద్రీయ ద్రావకాలతో సి18 నిలువు వరుసలను ఉపయోగించినట్టు వివరించారు. అభివృద్ధి చేసిన పద్ధతులు ఆమ్ల, ప్రాథమిక, ఆక్సీకరణ, ఉష్ణ, ఫోటోలైటిక్ పరిస్థితులలో సమగ్ర ఒత్తిడి పరీక్ష ద్వారా స్థిరత్వాన్ని సూచించేవిగా నిర్ధారించారన్నారు. ప్రతి విశ్లేషణాత్మక పద్ధతి నిర్దిష్టత, పరమాణ పరిమితులు, సరళత, ఖచ్చితత్వం, దృఢత్వం కోసం కఠినంగా ధృవీకరించినట్టు తెలియజేశారు. మోహన్ సిద్ధాంత వ్యాసం పిహెచ్‌డి పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డివివిఎస్‌ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతుప్రభుత్వం అంటే కార్పొరేట్ శక్తులకు అప్పగించడమా..?

**-వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు**



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మికసంఘం ఉపాధ్యక్షుడు నర్సిములు

**కొండాపూర్, జూలై 11, ప్రభాతవార్త:**
రైతుప్రభుత్వం అంటే కార్పొరేట్ శక్తులకు అప్పగించడమా? అని వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సిములు ప్రశ్నించారు. అసైన్డ్ భూములను కోల్పోయిన రైతులను శుక్రవారం రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు భూములు అప్పగించడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతుల సమస్యలు తమదన్నట్లు భావించేపార్టీలు అధికారంలోకిరాగానే రైతు వ్యతిరేక విధానాలు అవలంబించడం సరైనది కాదన్నారు. ఏరుదాటేదాకా ఓడమల్లన్న ఏరు దాటాక బోడమల్లన్న అన్నట్లు ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఎద్దేవా చేశారు. 50సంవత్సరాల క్రితం తొగర్‌పల్లిగ్రామంలో 116మంది పేదరైతులకు ప్రభుత్వం అసైన్డ్ చేసిందని, ఆ భూమిని పేదలు దున్నుకొని పంటలు పండించుకుని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. మంచిపంటలు పండేటువంటి భూములను పరిశ్రమల పేరుతో ప్రైవేటు వ్యక్తులకు అమ్మడం సమంజసం కాదని అన్నారు. 44ఎకరాల భూమిని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుండి సేకరించి ఇళ్ల స్థలాలకై సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందని, 2014 బిఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చి సర్టిఫికెట్లను రద్దుచేస్తూ గోదాముల నిర్మాణానికై వాడుకోవాలని నిర్ణయం చేసిందన్నారు. పేదలకు ఇచ్చిన సర్టిఫికెట్లు ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఈ భూములను పరిశ్రమల పేరుతో ఇవ్వాలని నిర్ణయించి భూములు కోల్పోయిన ఒక్కొక్కరైతుకు 121గజాలుచొప్పున ఇస్తామని ఒప్పందం కుదుర్చుకొని ఎందుకు ఇవ్వలేదని అన్నారు. ప్రతి రైతుకు వెంటనే 500గజాల ఇంటిస్థలం ఇవ్వాలని అన్నారు. రైతుల సమస్య పరిష్కారం కాకుండా పరిశ్రమ కొరకు ఎలా సాఫ్ చేస్తారని అన్నారు. రైతులకు న్యాయంచేసిన తర్వాత రైతులు ఒప్పుకుంటే 2013 భూసేకరణచట్టం ప్రకారం మూడింతల నష్టపరిహారం ఇచ్చి పరిశ్రమల ఏర్పాటు చేయాలని, భూములు కోల్పోతున్న ప్రతి ఇంట్లో ఇద్దరికి పెర్మనెంట్ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ రైతులకు తెలియకుండా పరిశ్రమ యజమానులను తీసుకొచ్చి భూమిపూజలు చేయడం అంటే రైతులను మోసం చేయడమేనని అన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రాజయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతుల సమస్యలు పరిష్కరించడంలో మాప్రభుత్వం ముందుందని గొప్పలుచెప్పి, రైతుల భూములను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పడమే రైతు ప్రభుత్వమా? అనిప్రశ్నించారు. నష్టపోతున్న రైతులందరినీ ఆదుకోవాలని లేకుంటే రైతులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాండు, జనార్ధన్, ప్రభు, అంజయ్య, బాలరాజు, బలరాం రెడ్డి, నర్సింలు, మల్కయ్య, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్

**కంటోన్మెంట్, జూలై 11 ప్రభాతవార్త:**
ఆదివారం నాడు బోనాల సందర్భంగా కుటుంబ సభ్యులతో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక ఉజ్జయిని మహంకాళి దేవాలయం, రేణుక ఎల్లమ్మ, మావురాల పెద్దమ్మ దేవాలయం, పోచమ్మ, కట్ట మైసమ్మ మరియు ఉప్పలమ్మ దేవాలయాలలో అమ్మవారిని దర్శించుకొని ఒడి బియ్యం సమర్పించుకున్నారు.

## నిరంతర ఆంగ్ల అభ్యాసం ద్వారా కెరీర్‌లో పురోగతి సాధించవచ్చు



ప్రసంగిస్తున్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మట్టా శేఖర్

**చిక్కడపల్లి, జూలై 11 ప్రభాతవార్త:** నిరంతర ఆంగ్ల అభ్యాసం ద్వారా కెరీర్‌లో పురోగతి సాధించవచ్చని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ మట్టా అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల లో ఆంగ్ల విభాగం "నిరంతర ఆంగ్ల అభ్యాసం ద్వారా కెరీర్ పురోగతి" అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా శేఖర్, కళాశాల ఆంగ్లవిభాధిపతి కె.కవిత మాట్లాడారు. ఈ సదస్సులో ప్రఖ్యాత నిపుణురాలు పెర్సిస్ సునీత అంతర్దృష్టితో కూడిన ప్రజం టేషన్ ఇచ్చారు, ఇది నేటి పోటీ ఉద్యోగ మార్కెట్లో ఆంగ్ల ప్రావీ ణ్యం యొక్క కీలక పాత్రను హైలైట్‌గా నిలుస్తుందని వక్తలు పేర్కొ న్నారు. కెరీర్ ఎదుగుదలకు, విజయానికి రాతపూర్వక, మాట్లాడే బలమైన కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంత అవసరమో ఇందులో ప్రస్తావించారు. పెర్సిస్ సునీత సమర్థవంతమైన అధ్యయన పద్ధతులు, అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకోవడం, కమ్యూ నికేషన్ లో విశ్వాసాన్ని పెంపొందించడంతో సహా ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించడానికి ఆచరణాత్మక చిట్కాలు, వ్యూహా లను అందించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థినీ విద్యార్థులఉ అడిగిన పలు ప్రశ్నలతో కార్యక్రమం ఎంతో ఆసక్తిని కనబరిచింది.

## ఆశాడ బోనాల సందర్భంగా చెక్కుల పంపిణీ



జీటీఎస్ దేవాలయంలో ఆశాడం బోనాల చెక్కులను అందజేస్తున్న నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి.

**యూసుఫ్‌గూడ, జూలై 11, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశాడ బోనాల జాతర పండుగ సంద ర్భంగా ప్రభుత్వం ద్వారా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల బస్తీల కాలనీల దేవాలయాలకు చెక్కుల పంపిణీ కార్యక్ర మాన్ని చేపట్టారు. వెంగళ్‌రావునగర్, జీటీఎస్ కాలనీ శ్రీ వీరాంజ నేయ భవాని శంకర అయ్యప్పస్వామి సాయిబాబా దేవాలయ ప్రాం గణంలో అమ్మవారి దేవాలయాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, నియోజకవ ర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజారుద్దీన్, కంటెస్టెడ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, ఆలయ కార్యని ర్వాహణాధికారి గుమ్మడిదల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం చేయండి ప్రాణదాతలు కండి.

**యూసుఫ్‌గూడ, జూలై 11, ప్రభాతవార్త :**
నిమ్స్ బ్లడ్ బ్యాంకు ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ 1వ బెటాలియన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ చేతల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అంటూ ముం దుకు వచ్చారు. ఈ రక్తదాన కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ నరేంద్రసింగ్, ఆర్ఐ రాజేష్, నిమ్స్ బ్లడ్ బ్యాంక్ సెంటర్ అడిషనల్ ప్రొఫెసర్ డాక్టర్ మురళీకృష్ణ కోఆర్డినేటర్ వెంకటరత్నం, బిడుగు శేఖర్, సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ మల్లికార్జున, డాక్టర్ రంజిత్, డాక్టర్ కోమలి తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యాను అభ్యసించే వారిదే భవిష్యత్తు :కార్పొరేటర్

**బేగంబజార్,జూలై 11ప్రభాతవార్త:** జాంబాగ్ డివిజన్ పరిధిలోని గౌలిగూడ జాన్సీ హైస్కూల్‌లోని విద్యార్థులకు డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ నోట్ బుక్‌లను అందచేశారు. ఈసం దర్భంగా ఆయన ప్రతి యేటా మాదిరిగానే ఈయేడు కూడా విద్యార్థినీ,విద్యార్థులకు నోట్ బుక్‌లను అందచేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్‌యాదవ్, అమర్‌సింగ్,రాజు,అనిల్,శివకుమార్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి

**గన్‌ఫౌండ్రి,జూలై 11ప్రభాతవార్త:** ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని గోషామహల్ బిఆర్ఎస్ నేత ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ అధికారులను కోరారు.ఈమేరకు శుక్రవారం ఆయన జిహెచ్ఎంసి,వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి జాంబాగ్, గన్‌ఫౌండ్రి డివిజన్ల పరుధిలో పలు బస్తీలో పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను అడిగితెలుసుకున్నారు.బోనాల పండుగ సమీ పించిన నేపథ్యంలో గోషామహల్ నియోజకవర్గంలోని ఆలయాల వద్ద పరిసర ప్రాంతాల్లో కచ్చామోరీల పూడికతీత దెబ్బతిన్నరోడ్లకు ప్యాచ్ వర్క్‌పనులు, పొల్యూషన్ వాటర్‌సప్లై తదితర సమస్యలను వెంటనే పరిష్కరించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచిం చారు.ఈయ కార్యక్రమంలో బచ్చన్‌సింగ్,మేనేజర్ కులశేఖర్ పాల్గొన్నారు.




నగరంలో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్



ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమి పూజ చేస్తున్న హరికృష్ణ

## పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న సర్కారు

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ

**సిద్దిపేట అర్బన్, జూలై 11, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కళలను నిజం చేస్తుందని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట పట్టణంలోని 1వ వార్డులో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరుగు రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి మాట్లాడారు. గూడు లేని అర్హులైన ప్రతి నిరుపేదకు సర్కార్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కారు ముందుకు సాగుతుందన్నారు. రైతులకు సకాలంలో రైతు భరోసా అందించడంతో పాటు రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కలీం, పూజల గోపికృష్ణ, యాదగిరి, వాహబ్, రషద్, లక్ష్మీ, మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్, శ్రీనివాస్, రాకేష్, అశోక్, చంద్రం, రాజిరెడ్డి, మల్లేశం, హరికృష్ణ, అఖిల్, రాజు, ధోని తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

**సిద్దిపేట అర్బన్, జూలై 11, ప్రభాతవార్త :** పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు ప్రస్తుత వర్ష కాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మల్టీపర్పస్ హెల్త్ ఎక్స్టెన్షియల్ ఆఫీసర్ చంద్రశేఖర్,కొండయ్యలు సూచించారు. మండలపరిధిలోని మిట్టపల్లి కేజీవీబీలో శుక్రవారం విద్యార్థులకు ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన నిర్వహించి మాట్లాడారు. పాఠశాల. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకుంటే ఆర్యోగవంతంగా ఉండడంతో పాటు ఉన్నత చదువులు చదవడానికి ఉపయోగపడుతుందన్నారు. చదువుతో పాటు యోగ సాంస్కృతిక , క్రీడా కార్యక్రమాలలో విద్యార్థులు ముందంజలో ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్షియా, హెల్త్ సిబ్బంది సుధీర్, నాగేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్




మాట్లాడుతున్న కమిషనర్

**దుబ్బాక, జూలై 11, ప్రభాతవార్త:** ప్రస్తుత వర్షాకాలంలో పురపాలికలోని వార్డుల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, పరిసర ప్రాంతాల పరిశుభ్రతకు వార్డు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని దుబ్బాక పుర కమిషనర్ రమేష్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం దుబ్బాక పుర కార్యాలయంలో వార్డు అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురపాలికలో శిథిలావస్థకు చేరిన ఇండ్లను గుర్తించి, వెంటనే ఇంటి యజమానులకు నోటీసులు అందించాలని సూచించారు. వార్డులలో పిచ్చిమొక్కలను, గడ్డిని ఎప్పటికప్పుడు తొలగించాలని, గడ్డి మందును స్ప్రే చేయించడంతోపాటు, దోమల నివారణకు ఫాగింగ్ చర్యలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిఒ గిరిధర్, పురపాలిక మేనేజర్ శ్రీనివాస్, వార్డ్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం పురపాలక కార్యాలయం ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నిర్వహించిన కళాజాత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలు వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని తెలిపారు. ఆయన వెంట మెప్మా సీఈవో సరిత, ఆర్పీలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : శ్రీనివాస్



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**ములుగు, జూలై 11 (ప్రభాతవార్త):** పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ములుగుమండలం వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతాడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండు నర్సింలు అన్నారు. శుక్రవారం ములుగులో పలువురు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలందరికీ సొంత ఇల్లు నిర్మించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కడపల నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లకడబోయిన ముత్యాలు, కిష్టయ్య, నర్సింలు, కనకయ్య, చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి శోభ పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం : డిఆర్‌డిఓ సుధీర్

**ములుగు, జూలై 11 (ప్రభాతవార్త):** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సిద్దిపేట జిల్లా డిఆర్‌డిఓ సుధీర్ అన్నారు. శుక్రవారం ములుగు గ్రామ పంచాయతీలో మహిళా శక్తి విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాహాజరైన డిఆర్‌డిఓ సుధీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 15 సంవత్సరాల వయసు నుండి 18 సంవత్సరాల వయసు కలిగిన కిషోర బాలికలకు, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధ మహిళలకు, వికలాంగులను సంఘాలుగా ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. అనంతరం కళాజాత కళాకారులు ఇందిరా మహిళా శక్తి పథకాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క మహిళ వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు పిఎన్‌జి ప్రకాష్, విద్యాసాగర్, ములుగు మండల ఏపిఎం యాదగిరి, మండల సమైక్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, సిసిలు, వివోఏలు, సిబ్బంది, మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఆర్‌డిఓ సుధీర్

# ఇందిరమ్మ ఇళ్లకు కొరత లేకుండా చూడాలి

### వనమహోత్సవ లక్ష్యాన్ని పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలి.. సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

తహసీల్దార్లు, ఎంపిడిఓలు సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ ఇళ్లకు ఎలాంటి ఇసుక కొరత లేకుండా చూడాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక పంపిణీకి టోకెన్స్ జారీ చేయాలని ఆమె చెప్పారు. శుక్రవారం ఆమె జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన జూమ్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని మోయతుమ్మెద, కూడవెల్లి వాగులు వాటి ఉప కాలువలలో ఇసుక నిల్వలు ఉన్న మండలాల్లో ఎలాంటి సమస్య లేదన్నారు. మిగతా దగ్గర మండలాల్లో సైతం వాగులలో ఇసుక తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలకు తెలిపారు. ఎంపిడిఓలు,తహశీల్దారులకు ఇసుక కావాలని రిక్వెస్ట్ పెట్టుకోవాలన్నారు. ఇసుక స్లిప్ తప్పనిసరిగా ట్రాక్టర్ వద్ద ఉండాలని ఎక్కడైనా అక్రమంగా తరలిస్తే సీజ్ చేయాలని ఆదేశించారు. లబ్దిదారులకు మార్గదర్శకాల ప్రకారం ఇసుక స్లిప్పులు అందజేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. అధికారుల అధీనంలో ఉన్న ఉన్న ఇసుక నిలువలు నిరుపేద ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇవ్వాలన్నారు. గ్రామీణ బ్యాంకులలో కాకుండా వాణిజ్య బ్యాంకులలో అకౌంట్ ఉంటే పేమెంట్‌లో సాంకేతిక సమస్యలు లేకుండా డబ్బులు ఖాతాలోకి వస్తాయన్నారు. అధికారులు సమన్వయంతో ఇందిరమ్మ ఇళ్లకు ఎలాంటి ఇసుకకొరత లేకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో వనమహోత్సవ లక్ష్యాన్ని పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని ఆదేశించారు.




జూమ్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సిఎం సానుకూలం

### ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

**వర్గల్, జూలై 11 (ప్రభాతవార్త):** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన శేరిపల్లి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కాయిత రమాదేవి ఉద్యోగ విరమణ అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ సాధించుకున్న ఘనత సంఘానికి దక్కుతుందని స్పష్టం చేశారు. చారిత్రాత్మక నిర్ణయాలతో పిఆర్‌టియు సంఘం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అనేక సమస్యలు పరిష్కరించుకుంటుండగా, దేశంలోనే మొట్టమొదటి సారిగా కౌన్సిలింగ్ విధానం, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టుల మంజూరి సాధించి మొనగాడి సంఘంగా పేరు తెచ్చుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 72వేల మంది సభ్యులతో పటిష్టంగా ఉన్న పిఆర్‌టియు ఎలాంటి బేషజాలు, పట్టింపులకు పోకుండా ప్రభుత్వానికి ప్రాతినిద్యం చేస్తూ ఒక్కొక్కటిగా సాధిస్తున్నట్లు గుర్తుచేశారు. అయితే 30 శాతం పిఆర్‌సి సాధించగా, త్వరలో చక్కటి పిఆర్‌సి సాధించబోతున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా సంఘ బాధ్యుల దృష్టికి తేవాలని కోరారు. మహిళ ఉపాధ్యాయుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చైల్డ్ కేర్ లీవులు సాధించగా, హెచ్ఆర్ఏ, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా, ఇంగ్లీష్, సైన్స్ పోస్టుల భర్తీ, 5 క్యాజువల్ లీవులు తదితర వాటిని సాధించి ఉపాధ్యాయుల్లో భరోసా, ఆత్మవిశ్వాసం కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు అభ్యర్థి మహేందర్‌రెడ్డి ఓటమి తమను బాధించగా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు సంఘటితంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అయితే రాష్ట్రంలో ఎమ్మెల్సీల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టాలని అన్నారు. అంతకు ముందు పదవీ విరమణ పొందుతున్న కాయిత రమాదేవిని పిఆర్‌టియుతో పాటు వివిధ సంఘాల నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల బాధ్యులు చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గుండు లక్ష్మణ్, దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, శశిధరశర్మ, రాష్ట్ర, మండలాల విద్యాధికారులు సునీత, ఉదయభాస్కర్, జిల్లా సంఘ నేతలు నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, లక్కిరెడ్డి విజయ శుభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాయిత రమాదేవి దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు

## బిసి బిల్లుకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలి

### -రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి

**గజ్వేల్ టౌన్, జూలై 11 (ప్రభాతవార్త):** 42 శాతం బిసి రిజర్వేషన్ అమలుపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం ఎమ్మెల్సీ కవిత, బిసి యునైటెడ్ ఫ్రంట్ విజయమని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో రాష్ట్రంలోని బిసిసంఘాలు సంఘటితమై ఉద్యమించగా, కాంగ్రెస్ ప్రభుత్వం దిగిరాక తప్పలేదని స్పష్టం చేశారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకటించి రాష్ట్రంలో అధికారం చేపట్టిన సిఎం రేవంత్‌రెడ్డి హామీ అమలులో నిర్లక్ష్యం చేయడంతో ఆందోళన బాట పట్టినట్లు గుర్తుచేశారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్ట సవరణతో పూర్తి న్యాయం జరగదని, ఆర్డినెన్స్‌తో ప్రయోజనం ఉండదని అన్నారు. రిజర్వేషన్ పెంపుకు సంబంధించి పంచాయతీరాజ్ చట్టం 2018 సవరణకు ఆర్డినెన్స్ తెస్తూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలుపడం కాకుండా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేస్తూ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందుకు తమవంతు పూర్తి సహకారం ఉంటుందని, అవసరమైన పక్షంలో ప్రధాని మోడి, రాష్ట్రపతిలను కలిసేందుకు అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్ళాలని సూచించారు. తద్వారా మాత్రమే అన్ని రంగాల్లో వెనుకబడిన బిసి వర్గాలకు విద్య, ఉద్యోగ తదితర రంగాలలో న్యాయం జరుగుతుందని వివరించారు. కాగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం వస్తుండడంతో ఈనెల 17న తలపెట్టిన రైలు రోకో కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కవిత సూచనల మేరకు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు కొట్టాల యాదగిరి ప్రకటించారు.

## స్థానిక ఎన్నికల్లో వికలాంగులకు అవకాశం ఇవ్వండి

**సంగారెడ్డి మున్సి పాలిటీ జూలై 11, ప్రభాతవార్త :** సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో సిఎం, ఓఎస్‌డి వేముల శ్రీనివాస్‌ను శుక్రవారం స్థానిక సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్యసాధన కమిటి బృందం కలిసింది.స్థానిక సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్యం కల్పించడం గురించి వివరించారు ఈప్రతినిధి బృందంలో రాష్ట్ర చైర్మన్ ఎండి షఫీ అహమ్మద్ ఖాన్, ఎన్‌పిఆర్‌డి ఇండియా జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్, వైస్ చైర్మన్ ధైనంపల్లి మల్లికార్జున్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త యాదగిరి, గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ శబరి చావ్లా, విజయ సింహారెడ్డి లు ఉన్నారు.



ఓఎస్‌డికి వినతి పత్రం ఇస్తున్న బృందం నాయకులు



నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతరెడ్డి

## గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**శివ్వంపేట, జూలై 11(ప్రభాతవార్త) :** మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే సునీతరెడ్డి, మాజీ సర్పంచ్ బొల్లా భారతి బిక్షపతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి పెద్దపీట వేసిందని ఆమె అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, సీనియర్ నాయకులు ములుగు నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి ఆకుల ఇందిరా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చంద్రకళ శ్రీశైలం, నాయకులు బోల ఆంజనేయులు, జగన్ రెడ్డి,రేణు కుమార్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపిడివో

**చిన్నశంకరంపేట, జూలై 11,ప్రభాతవార్త:** ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ దామోదర్ సూచించారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి నీటి నిల్వలను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమం లో పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది ఉన్నారు.



చిన్నశంకరం పేటలో డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ

# సిఎం, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

### డిసిసి ప్రధాన కార్యదర్శి నాగరాజుయాదవ్

**సిద్దిపేట రూరల్, జూలై 11, ప్రభాతవార్త :**

సిఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులపై అర్థం, పర్థం లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్‌యాదవ్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీకు చెందిన పలువురు నాయకులు ఆయా పార్టీలకు రాం రాం చెప్పి కాంగ్రెస్‌లో చేరడంతో వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం డిసిసి ప్రధాన కార్యదర్శి నాగరాజ్‌యాదవ్ మాట్లాడుతూ ఉనికి కోసమే బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరి హయాంలో రైతుల సంక్షేమం జరిగిందో వివరించేందుకు దమ్ముంటే కెసిఆర్ అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి చూసి బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత గత బిఆర్ఎస్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్‌పార్టీ మునిగిపోయే పడవలాంటిదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీకి శ్రీరామ రక్ష అన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే ధ్యేయంగా ముందుకు సాగుతామని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో చిన్నకోడూరు మండలం కస్తూరిపల్లి బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు తేలు రాజు, మేడిపల్లి బిఆర్ఎస్ నాయకులు పాకల శరత్‌రెడ్డి, పిండి రవి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కురటి రాజయ్య, కల్లూరి నర్సింలు,బర్ల స్వామి, చంద్రశేఖర్, నాగరాజు, స్వామి, భాస్కర్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం




ఎస్ఐ లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు

## ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు

**హుస్నాబాద్ టౌన్, జూలై 11, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నూతన ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న లక్ష్మారెడ్డిని శుక్రవారం యూత్ కాంగ్రెస్ పట్టణఅధ్యక్షుడు చెన్నమనేని విద్యాసాగర్ ఆధ్వర్యంలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్‌యూఐ) పట్టణ అధ్యక్షులు కూన విశ్వతేజలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐని కలిసినవారిలో ఎన్ఎస్‌యూఐ నేత పున్న రంజిత్, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, రాహుల్ తదితరులు ఉన్నారు.

# గిరిజన గురుకుల పాఠశాల స్థలం మంత్రి అనుచరుల కబ్జా

### బిజెపి మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి



పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

**అక్కన్నపేట, జూలై 11, ప్రభాతవార్త :** గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ కేటాయించిన 7 ఎకరాల భూమిని స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచరులు కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రామంచ మహేందర్‌రెడ్డి ఆరోపించారు . శుక్రవారం రోజున గతంలో పాఠశాల నిర్మానం కోసం కేటాయించిన స్థలాన్ని తమ పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్కన్నపేటలోని 387 / 1 సర్వే నంబర్‌లో గత ప్రభుత్వం స్థలం కేటాయించిందని కేటాయించిన స్థలంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బిల్డింగ్ నిర్మించాల్సింది పోయి ఉన్న భూములు కబ్జా చేసే ప్రయత్నం సిగ్గుచేటన్నారు. గిరిజనులకు మంత్రి నాయం చేయకపోయానా పరవాలేదు కానీ అన్యాయం చేయవద్దన్నారు. గిరిజనులకు అన్యాయం చేయాలని చూస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే బిజెపికి కూడా పడుతుందన్నారు. స్థానిక శాసనసభ్యులుగా మంత్రి గెలిసిన నుండి గిరిజనులకు చేసిందేమీ లేదని , ఈ విషయంలో అయినా స్పందించి భూమి కబ్జాకు అడ్డుకట్ట వేసి పాఠశాలను నిర్మాణానికి కృషి చేయాలని వివరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జనగామ వేణుగోపాల్‌రావు, నరేష్, వీరాచారి , రవి కుమార్, నునావత్ మోహన్‌నాయక్, తిరుపతి, రైనా, రాజుతో పాటు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు అండగా పిఆర్‌టియు




ఉపాధ్యాయులకు పిఆర్‌టియు సభ్యత్వాన్ని అందజేస్తున్న నేతలు

**మర్కుక్, జూలై 11 (ప్రభాతవార్త):** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర నాయకులు వంగ మహేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ అన్నారు. శుక్రవారం చేబర్తి, అంగడికిష్టాపూర్, ఎర్రవల్లి, పాములపర్తి ప్రభుత్వపాఠశాలల్లో పిఆర్‌టియు మండల అధ్యక్షుడు రేబల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి ఉపాధ్యాయుడు పిఆర్‌టియులో చేరాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పిఆర్‌టియు సభ్యత్వాన్ని అందజేశారు. కార్యక్రమంలో పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, నర్సింలు, షాబొద్దీన్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు రజిత, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి, గణేష్, శ్రీధర్, జిల్లా నాయకులు బాలకిషన్, నాయకులు రమణారావు, భూపతిరెడ్డి, జగన్నాథం, లతీఫ్‌సైదా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు పకడ్బందీగా చేపట్టాలి : ఆర్డీవో

**చిన్నశంకరంపేట, జూలై 11, ప్రభాతవార్త:** ఓటరు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో నిర్వహించిన బిఎల్‌ల విధులనిర్వహణపై శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితానే కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్, ఆర్ఐ రాజు పాల్గొన్నారు.

## ఎవరిని చిన్న చూపు చూడొద్దు : ఎంఇవో

**చిన్నశంకరంపేట, జూలై 11,ప్రభాతవార్త:** వికలాంగులపట్ల చిన్న చూపు చూడొద్దని ఎంఈఓ పుష్పవేణి సూచించారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో భవిత కేంద్రాన్ని ఆమె సందర్శించారు. సమాజంలోని ప్రతి మనిషిలో ఏదో ఒక లోపం ఉంటుందని, ఎవరూ వికలాంగుల పట్ల చిన్నచూపు చూడొద్దన్నారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ నోట్ బుక్స్‌ను, పెన్సిల్స్‌ను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఐఈఆర్‌పి రత్న, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ

**చిన్నశంకరంపేట, జూలై 11,ప్రభాతవార్త:** మండల పరిధి మిర్జాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి అనికేత్ డ్రాయింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కామిక్ డ్రాయింగ్ పోటీలలో పాల్గొని తృతీయ బహుమతిని సాధించాడు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభను కనబర్చిన అనికేత్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## పంట పొలాలకు దారి ఇవ్వాలి

**చిన్నశంకరంపేట, జూలై 11,ప్రభాతవార్త:** పంట పోలాలకు వెళ్లడానికి దారిని ఇవ్వాలని కోరుతూ మండల మడూర్ గ్రామ రైతులు శుక్రవారం తహసీల్దార్ మాలతికి వినతి పత్రం అందించారు. మడూర్ గ్రామ శివారులో రియల్ ఎస్టేట్ వ్యాపారి పంట పోలాలకు దారి లేకుండా ప్రహరి గోడను నిర్మిస్తున్నారని, ఆ గోడను తోలగించి పంట పోలాలకు వెళ్లేందుకు రైతులకు దారి ఇవ్వాలని రైతులు కోరారు.




తహసీల్దార్ మాలతికి వినతి పత్రం అందిస్తున్న రైతులు

## వరిగుంతంలో వన మహోత్సవం

-మొక్కలు నాటిన ఎడిఐ అర్చన



వరిగుంతంలో మొక్కలు నాటుతున్న ఎడిఐ అర్చన

**కొల్చారం, జూలై 11, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వరిగుంతంలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటారు. అటవీశాఖ ఉన్నత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఎడిఐ అర్చన మొక్కలు నాటారు. పండ్ల మొక్కలతో పాటు నీడని ఇచ్చే చెట్ల మొక్కలను నాటారు. కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది శ్రీహరి, జలీల్, మాజీ జడ్పిటిసి సభ్యులు ముత్యంగారి మేఘమాల సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరస్‌గుత్తిలో ప్రపంచ జనాభా దినోత్సవం



కరస్‌గుత్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న పిహెచ్‌సి బాధ్యులు

**నాగల్‌గిద్ద, జూలై 11, ప్రభాతవార్త:**
ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని కరస్‌గుత్తిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పిహెచ్‌సి డాక్టర్ జువేరియాబేగం మాట్లాడుతూ శరీరం, మనసు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయం అన్నారు. సంతానానికి సంతానానికి మధ్య కొంత తేడా ఉండాలని, అప్పుడే శరీరం ఆరోగ్యంగా ఉంటుందన్నారు.

## రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**నాగల్‌గిద్ద, జూలై 11, ప్రభాతవార్త:**
రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని తహసీల్దార్ శివకృష్ణ అన్నారు. రేషన్ కార్డులు అవసరమైన వారు మీ-సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రేషన్‌కార్డులో కొత్తపేర్ల నమోదు నిరంతరం కొనసాగుతుందన్నారు. ప్రజలు అపోహలకు గురికావద్దని అవసరమైనవారు దరఖాస్తులుచేసుకోవాలని తహసీల్దార్ శివకృష్ణ వివరించారు.

## వజ్ర పురస్కారం అందుకున్న జ్ఞానేశ్వర్

**నాగల్‌గిద్ద, జూలై 11, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు పాలడుగు జ్ఞానేశ్వర్ శుక్రవారం వజ్ర పురస్కారాన్ని అందుకున్నారు. సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, యోగా గురువు తోట సతీష్‌లు పాలడుగు జ్ఞానేశ్వర్‌కు శాలువాతో సత్కరించి వజ్ర పురస్కారాన్ని అందచేసి అభినందించారు. గత దశాబ్దకాలంగా పర్యావరణ రంగంలో జ్ఞానేశ్వర్ చేస్తున్న విశేషకృషిని గుర్తించి వజ్ర పురస్కారాన్ని అందచేశారు. అవార్డు అందుకున్న జ్ఞానేశ్వర్ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని సూచించారు.

## ప్రగతి ధర్మారంలో ఘనంగా వన మహోత్సవం

-పాల్గొన్న డిఈఓ



వనమహోత్సవంలో పాల్గొన్న డిఈఓ రాధాకిషన్

**రామాయంపేట, జూలై 11, ప్రభాతవార్త:**
రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో శుక్రవారం వన మహోత్సవం ఘనంగా జరిగింది. ఇందులోభాగంగా చాలారకాల మొక్కలను నాటడం జరిగినది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ డాక్టర్ రాధాకిషన్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రామాయంపేట మండల విద్యాధికారి శ్రీనివాస్, ఉన్నతపాఠశాల హెచ్‌ఎం జైపాల్‌రెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, మండల యూత్‌నాయకులు నాగరాజు, ఉడుత రాజేశం, బండారి శ్రీనివాస్‌గౌడ్, జె.సుధాకర్, కె.రాజుతోపాటు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల అధ్యక్షులుగా అర్జున్‌చౌహాన్

**జహీరాబాద్ (మొగుడంపల్లి), జూలై 11, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల పిఆర్‌టియు అధ్యక్షులుగా అర్జున్‌చౌహాన్(అసద్‌గంజ్ జడ్పిహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు) నియమితులయ్యారు. శుక్రవారం పట్టణంలోని హోటల్ పచ్చతోరణంలో మండల పిఆర్‌టియు ప్రధానకార్యదర్శి ఆనంద్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అర్జున్‌చౌహాన్‌ను మండల అధ్యక్షులుగా ఎన్నుకుని నియామక పత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల మాణయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి ఆకుల ప్రభు, జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ తులసిరామ్ రాథోడ్, పిఆర్‌టియు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నానో యూరియ, డిఎవిలతో అధిక ప్రయోజనాలు

-వ్యవసాయ శాస్త్రవేత్త రవికుమార్..



నానో యూరియా, డిఎవిల రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త

**పాపన్నపేట, జూలై 11, ప్రభాతవార్త:**
నానో యూరియ, డిఎవిల వాడకంవల్ల అధిక ప్రయోజనాలు ఉంటాయని కృషి విజ్ఞానకేంద్ర శాస్త్రవేత్త రవికుమార్ సూచించారు. శుక్రవారం ఆయన వ్యవసాయ అధికారులతో కలసి పాపన్నపేట మండలం తమ్మాయపల్లి రైతులకు అవగాహనసదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడుతు నానో డిఎవి వాడకంవల్ల ఆదా అవుతుందని తెలిపారు. దీనికి రవాణాఖర్చులు కూడా తగ్గుతాయని, నేల ఆరోగ్యంగా ఉండేలా చూస్తుందన్నారు. కార్యక్రమంలో మండలవ్యవసాయాధికారి నాగమాధురి, ఎఇఓ నాగరాజు, రైతుల రాంరెడ్డి, అనిల్‌రెడ్డి, గొల్ల సాయిలు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లిపర్తిలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

-మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం..!
-మీడియాకు సమాచారం ఇవ్వకపోవడంపై అనుమానాలు..?



గొలిపర్తిలో డెంగ్యూవ్యాధి విస్తరణపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్

**రామయంపేట, జూలై 11, ప్రభాతవార్త:**
రామయంపేట మున్సిపాలిటీ 7వవార్డు పరిధిలోని గొల్లిపర్తిలో డెంగ్యూ వ్యాప్తి తీవ్రమవుతున్న వేళ, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆకస్మిక పర్యటన స్థానికంగా కలకలం రేపింది. ఈపర్యటన గురించి స్థానికమీడియాకు ఎటువంటి సమాచారం ఇవ్వక పోవడం అనేక అనుమానాలకు తావిచ్చింది. పర్య టనలో భాగంగా గ్రామంలోని అపరిశుభ్రతను స్వయంగా చూసిన కలెక్టర్, మున్సిపల్ అధికారుల నిరక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

జిల్లా వైద్యాధికారి శ్రీరామ్‌తో కలిసి శుక్రవారం గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్, మురికి కాలువలు, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. డెంగ్యూ కేసులు అధికంగా నమోదవుతున్న గొల్లిపర్తిలోనెలకొన్న అపరిశుభ్ర వాతావరణమే ఇందుకు కారణమని భావించిన కలెక్టర్, మున్సిపల్ అధికారులను నిలదీసినట్లు స్థానికులు తెలిపారు. 'జిల్లాలో మరెక్కడా లేనివిధంగా ఇక్కడే ఎందుకు కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి?' అని ఆయన ప్రశ్నించినట్లు సమాచారం. సాధారణంగా ఉన్నతాధికారులు పర్యటించినప్పుడు మీడియాకు సమాచారం ఇవ్వడం ఆనవాయితీ. అయితే, గొల్లిపర్తి పర్యటనను గోప్యంగా ఉంచడం అనేక ప్రశ్నలను లేవనెత్తింది. తమ నిర్లక్ష్యం బయటపడుతుందనే ఉద్దేశంతోనే అధికారులు మీడియాకు సమాచారం ఇవ్వలేదని, అలాగే గ్రామస్థులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తారనే భయంతోనే ఈ పర్యటనను రహస్యంగా ఉంచారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటన మున్సిపల్ అధికారుల పనితీరుపై మరోసారి సందేహాలను రేకెత్తించింది. డెంగ్యూతో సతమతమవుతున్న ప్రజలకు అధికారుల నుండి తక్షణ పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నారు.

## ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



మాట్లాడుతున్న రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు దశరథ్

**కొండాపూర్, జూలై 11, ప్రభాతవార్త:** వరిసాగుపై ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి అని సిపిఐ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్.దశరథ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మందాపూర్ వచ్చిన సందర్భంగా సిపిఐ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సిహెచ్.దశరథ్ జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బియ్యం తినకుండా బతకలేమా తెలంగాణకు బియ్యం అవసరమా అని మాట్లాడటం బిజెపి చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడటం ఎంతవరకు సమంజసం అన్నారు. వరిసాగుపై రైతులను అవమానించేలా బిజెపి మాట్లాడటం సిగ్గుచేటని అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వరిసాగు వద్దనిచెప్పడం రైతులను భయభ్రాంతులకు గురిచేయడం మంచిపద్ధతి కాదన్నారు. ఎంపి అన్నం తినకుండానే జీవిస్తున్నారా అని ప్రశ్నించారు. వెంటనే ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రాష్ట్ర రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు.

## సన్‌రోయ్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు

-విలేకరుల సమాశంలో ఆసుపత్రి డైరెక్టర్లు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సన్‌రోయ్ ఆసుపత్రి డైరెక్టర్‌లు

**జహీరాబాద్, జూలై 11, ప్రభాతవార్త:**
పట్టణంలోని సన్‌రోయ్ ఆసుపత్రిలో త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరోగ్యశ్రీ వైద్యసేవలను అమలుచేస్తామని ఆసుపత్రి డైరెక్టర్‌లు ప్రకటించారు. శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి డైరెక్టర్లు డాక్టర్ రవీందర్‌పాటిల్, డాక్టర్ సంజీవ్ కుమార్‌లు మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు అధికప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అత్యాధునిక పరికరాలతో నిపుణులైన డాక్టర్‌లతో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. రోగులు హైద్రాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లకుండా సన్‌రోయ్ ఆసుపత్రిలోనే కార్పొరేటర్ ఆసుపత్రి తరహాలోనే గుండెవ్యాధులకు నరాల శస్త్రచికిత్సలు, ఆర్థోపెడిక్ చికిత్సలకు, స్త్రీ ప్రసూతి వైద్య చికిత్సలకు అత్యాధునికమైన పరికరాలతో వైద్యసేవలను అందిస్తున్నామన్నారు. రౌండ్ ద క్లాక్‌గా డాక్టర్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారన్నారు. ఆరోగ్యశ్రీలో పొందుపర్చినవైద్యచికిత్సలకు ఉచితంగా ఆసుపత్రిలో వైద్యచికిత్సలతోపాటు రక్తపరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. జహీరాబాద్ ప్రాంతప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. సమావేశంలో డాక్టర్ శైలజవాసురెడ్డి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ సంజీవరెడ్డి, అడ్మినిస్ట్రేటర్ నసీరుద్దీన్‌లు పాల్గొన్నారు.

## పిఆర్టీయు టిఎస్ జిల్లా అధ్యక్షునిగా తాళ్ళ శ్రీనివాస్..

పాపన్నపేట, జూలై 11, ప్రభాతవార్త:
పిఆర్టీయు టిఎస్ జిల్లా అధ్యక్షునిగా తాళ్ళ శ్రీనివాస్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. గత అధ్యక్షుని సభ్యత్వం రద్దుచేసినందున, అసోసియేట్ అధ్యక్షునిగా ఉన్న తాళ్ల శ్రీనివాస్‌ను అడ్‌హక్ పద్ధతిన జిల్లా అధ్యక్షునిగా నియామకంచేయడం జరిగిందని వివరించారు. తాళ్ల శ్రీనివాస్ చీకోడ్ లింగాయపల్లి ఉన్నతపాఠశాలలో స్కూల్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

-మేయర్‌కు వినతిపత్రం అందచేసిన కార్పొరేటర్



మేయర్ విజయలక్ష్మికి వినతిపత్రం అందచేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, జూలై 11, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సిసి రోడ్ల నిర్మాణానికి 3.20 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఆర్‌వి కర్ణన్‌లకు వినతిపత్రం అందచేశారు. సిసి రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరుకు సానుకూలంగా మేయర్, కమిషనర్‌లు స్పందించినట్లు కార్పొరేటర్ పుష్పనగేష్ వివరించారు.

## రాష్ట్ర బ్రాహ్మణసంఘ కార్యవర్గం ప్రమాణస్వీకారం

**రామాయంపేట, జూలై 11, ప్రభాతవార్త:**
శనివారం వరంగల్ నగరంలో రాష్ట్ర బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నట్టు మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శలాక రాజేశ్వరశర్మ తెలిపారు. ఉదయం 10గంటలకు నగరంలోని డిఎస్ఆర్ గార్డెన్స్‌లో జరిగే కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి రాష్ట్రంలోని సభ్యులందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజులు హాజరవుతున్నట్లు తెలిపారు.

## పట్టణ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

-నర్సాపూర్ బిజెపి నాయకులు




మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు తదితరులు

**నర్సాపూర్, జూలై 11, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని పట్టణంలోగల అన్ని వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిజెపిపార్టీ నర్సాపూర్‌శాఖ బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా స్థానిక బిజెపి నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో తాగునీరు సరఫరా కావడంలేదని, అంతేగాక వర్షాకాలం అయినందున దోమలబెడద ఎక్కువైందని దీంతో పురప్రజలకు విషజ్వరాలు తదితర అనారోగ్యాలు కలుగుతున్నాయని అన్నారు. ఈమేరకు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, వీధుల్లో, దేవాలయ భూముల్లో సైతం చెత్తాచెదారం ఎక్కడిదక్కడే ఉంటుందని పరిశుభ్రంచేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సాపూర్‌పట్టణంలో కోతులు విచ్చలవిడిగా సంచరించడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని, పందుల బెడద కూడా పట్టణంలో ఎక్కువ ఉందని వీటిని నివారించే చర్యలు తీసుకొని పట్టణ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపిపార్టీ పట్టణ అధ్యక్షుడు నీరు చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు, బోర్‌వెల్ రాంరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బాదే బాలరాజ్, ఎస్సి మోర్చా పట్టణ అధ్యక్షుడు బబ్బురి కృష్ణ, మహేందర్‌గౌడ్, సినిమాని నరేందర్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుసౌకర్యం లేక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు

-పట్టించుకోని అధికారులు...



బస్సు సౌకర్యం లేక నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులు

**రామాయంపేట, జూలై 11, ప్రభాతవార్త:**
ఆర్టీసీ బస్సుసౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు, ఆటోలో కిక్కిరిసిన ప్రయాణంచేస్తూ ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ప్రమాదపు అంచుల్లో పాఠశాలకు వెళ్తున్నారు. వివరాల్లోకి వెళ్తే..

రామాయంపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్‌స్కూల్ విద్యార్థులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి సుమారు మూడుకిలోమీటర్ల దూరంలో ఒక గుట్టపై పాఠశాల నిర్మాణం చేశారు. సుమారు 700మంది విద్యార్థులు పాఠశాలలో చదువుతున్నారు. వివిధ గ్రామాలతో పాటు రామాయంపేట మున్సిపాలిటీ నుండి విద్యార్థులు నిత్యం పాఠశాలకు వెళ్లి వస్తుంటారు. గతంలో ఉదయం రామాయంపేట బస్టాండ్ నుండి విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు ఏర్పాటుచేశారు. సాయంత్రం తిరిగి వారిని పాఠశాల నుండి ఆర్టీసీబస్టాండ్ వరకు తీసుకువస్తుంది. కానీ గత కొంతకాలంగా ఆర్టీసీ బస్సు నిలిపివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేటు ఆటోలను ఆశ్రయిస్తూ ఒక్కో ఆటోలో 25మంది వరకు విద్యార్థులు ప్రయాణం చేస్తూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. మరోవైపు గుట్టపైకి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమకు ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయాలని, రోడ్డుసౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

**రామచంద్రాపురం, జూలై 11, ప్రభాతవార్త:**
రామచంద్రాపురంలోని గీత భూపాల్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు ఆకాశం ఆర్ఫనేజ్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ శాసనమండలి మాజీ ప్రోటెం చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డిలు శుక్రవారం నగదు ప్రోత్సహకాలు అందచేశారు. రామచంద్రాపురం మండలంతోపాటు తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని భెల్, కొల్లూరు ఉస్మాన్‌నగర్ కెజిబివి, వెలిమెల టిజిఎంఎస్, వెలిమెల, రామచంద్రాపురం, ఎంజెపిటిబిసి మహిళా కళాశాల, నాగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలల్లో 10వతరగతి పరీక్షల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించేందుకు మండల విద్యాధికారి రాథోడ్‌కు చెక్కులరూపంలో ప్రోత్సాహకాలు అందచేశారు. రామచంద్రాపురం మండలంలోని విద్యార్థులకు రూ.91వేలు, తెల్లాపూర్ విద్యార్థులకు రూ.60వేల అందించేందుకు ప్రకటించారు. ఆయా పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.4వేలు, రెండవ స్థానంలో ఉన్న విద్యార్థులకు రూ.3వేలు, మూడవస్థానంతో సరిపెట్టుకున్న విద్యార్థులకు రూ.2వేల చొప్పున ప్రోత్సాహకాలు అందించాలని ఎంఈఓకు సూచించారు. కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, మాజీ గ్రంథాలయచైర్మన్ కుమార్‌గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్‌వి జిల్లా కో-ఆర్డినేటర్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ పాసైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

-క్లాస్‌మేట్ క్లబ్‌ను అభినందించిన విద్యార్థులు, పోషకులు

**రామచంద్రాపురం, జులై 11, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గత విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో విద్యను అందుకుని వార్షిక పరీక్షలు రాసి పాసైన విద్యార్థులందరికి క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రామచంద్రాపురంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నగదుప్రోత్సాహకాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా క్లాస్‌మేట్ క్లబ్ అధ్యక్షులు జయప్రకాష్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటైన క్లాస్‌మేట్ క్లబ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ వంతు సహాయసహకారాలు అందచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ రాథోడ్, ఎఈ మణికంఠ, రణదీర్‌రెడ్డి, శ్రీదర్, శ్వేతా, కృష్ణ, టి.కృష్ణ, చంద్రశేఖర్, ఆయామండలాల ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రప్రభుత్వ నిర్ణయం పట్ల బిసిసంఘ నేతల హర్షం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిసిసంక్షేమసంఘం నేతలు

**రామాయంపేట, జూలై 11, ప్రభాతవార్త:**
బిసిలకు స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని, ఇచ్చిన తర్వాతనే ఎన్నికలకు పోతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల స్వాగతిస్తున్నామని బిసిసంఘం నాయకులు ప్రకటించారు. ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చినమాట ప్రకారం స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఇచ్చినతర్వాతనే ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించడం ఎంతో శుభసూచకమని వారు హర్షం వ్యక్తంచేశారు. మా బిసిలకు వెన్నుదన్నుగా నిలిచిన ప్రభుత్వానికి మేము కూడా మద్దతుగా ఉండి ముందుకు నడిపిస్తామని తెలియజేశారు. మీడియాతో మాట్లాడిన వారిలో బిసిసంక్షేమసంఘం గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం, జిల్లాకోశాధికారి సుంకోజ్ దామోదర్, రామాయంపేట మండల బిసిసంక్షేమసంఘం యువజన అధ్యక్షులు అల్లడి వెంకటేష్, రామాయంపేట పట్టణ అధ్యక్షులు రెడ్డమైన నరేష్, రేవల్లి వినయ్‌సాగర్ తదితరులు ఉన్నారు.

## కబ్జాకు గురైన స్థలాన్ని సందర్శించనున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**మునిపల్లి, జూలై 11, ప్రభాతవార్త:**
మునిపల్లి మండలం బుధేరా చౌరస్తా సమీంలోన జాతీయ రహదారి ప్రక్కన కబ్జాకుగురైన స్థలాన్ని నేడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సందర్శించనున్నారు. గ్రామానికిచెందిన కోలుకుంది సరస్వతి భూమిని ఝరాసంగెం మండలం బర్దీపూర్ పీఠాధిపతి కబ్జా చేయడం పట్ల వార్త దినపత్రికలో వచ్చిన కథనాలను తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్‌యాదవ్ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. సర్వే నెంబర్ 30లో సరస్వతికి గల రెండెకరాల భూమి పూర్వపరాలు తెలుసుకున్న ఆయన ఆర్డీఓ, తహసీల్దారులకు ఫోన్‌కాల్స్ చేసినప్పటికీ వారు అందుబాటులోకి రాలేదని తెలిసింది. దీనితో ఆయన నేరుగా బుధేరాకు తన టీంతో రానున్నట్టు రమేష్‌యాదవ్ తెలిపారు.

## మట్టిని తరలిస్తున్న లారీ సీజ్

**చౌటకూరు, జూలై 11, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని శివంపేటలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ లారీని రెవిన్యూ అధికారులు శుక్రవారం సీజ్‌చేశారు. నమ్మదగిన సమాచారం అందడంతో తహసీల్దార్ అనుదీప్ ఆర్ఐ ప్రమోద్‌తో కలిసి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిఎస్35టి 1928 వాహనాన్ని స్వాధీనం చేసుకుని సీజ్‌చేశామని తహసీల్దార్ అనుదీప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనుదీప్ మాట్లాడుతూ సహజ సిద్ధమైన ప్రకృతిని చెరబట్టే అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అధికారపార్టీ నాయకులమని అక్రమంగా మట్టిదందాను చేసుకుంటామంటే కుదరదని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు పరాధీనం కాకుండా చూస్తామన్నారు. మండలంలో ఎక్కడైనా మట్టివ్యాపారం కొనసాగితే తమ దృష్టికితేవాలని, సమాచారం ఇచ్చినవారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తహసీల్దార్ అనుదీప్ మండల ప్రజలకు సూచించారు.

## కాశిపూర్‌లో కాలిపోయిన పీర్లు

-పరిశీలించిన పోలీసు అధికారులు



కాశిపూర్‌లో కాలిపోయిల పీర్లను పరిశీలిస్తున్న డిఎస్‌పి సత్తయ్య

**కంది, జూలై 11, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కాశిపూర్‌లో దూల్‌నాల్‌సాబ్ పీర్లు కాలిపోవడంతో శుక్రవారం డిఎస్‌పి సత్తయ్య సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. గ్రామస్థుల, పోలీసుల కథనం ప్రకారం... కాశిపూర్‌లో మొహర్రంను పురస్కరించుకుని ఈనెల 8న దూల్‌నాల్‌సాబ్ పీర్లను దట్టీలతో, పూలమాలలతో అలంకరించి రేకులషెడ్డులో పీర్లను ప్రతిష్ఠించుకున్నారు. ఈనెల 10న కులమతాలకు అతీతంగా గ్రామస్థులు పీర్లను దర్శించుకుని ఆటలు ఆడి, పాటలు పాడి పండగను పసందుగా జరుపుకున్నారు. శుక్రవారం ఉదయం రేకుల షెడ్డులో ప్రతిష్ఠించుకున్న పీర్లు కాలిపోయి ఉన్నాయి. విషయం తెలుసుకున్న సంగారెడ్డి డిఎస్‌పి సత్తయ్య, సిఐ క్రాంతికుమార్, ఇంద్రకరణ్, ఎస్ఐ విజయ్‌కుమార్‌లు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పీరున కాలిపోవడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.